


# కరపత్రం

SINCE 2014

బుధవారం జూలై 29, 2026 | సంపుటి : 2 | సంచిక : 287 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

- స్థానిక అవసరాలకు తగినట్లు వీబీ జీ రామ్ జీలోపనులు చేర్చండి...
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,జూలై28 :**
తెలంగాణకు ప్రధానమంత్రిఆవాస్ యోజన-గ్రామీణ్ కింద 11,56,915 ఇండ్లను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



మిగతాది 2లో

## నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు

- మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
- విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం



2 లో

**న్యూఢిల్లీ,జూలై28 :**
పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది.

## హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

### ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది

- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం
- హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు
- కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు
- ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జూలై28 :**
హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట,బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.

మిగతాద్ది 2 లో



### భూ వివాదాల్లేని తెలంగాణ

## నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

- ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్ధేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**హైదరాబాద్,జూలై28 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

2 లో



## భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్
- లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా
- గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు
- లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

2 లో



## విద్యార్థులపై దమనకాండకు సమాధానం ఇవ్వండి

- దాడి చేయమని ఎవరు ఆదేశించారో చెప్పండి
- యువత ఆలోచనలను పట్టించుకోని ప్రధాని మోడీ
- యాంటీ పేపర్ లీక్ బిల్లు చర్చలో ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంక

### రైతుకు సాంకేతికత

## చేరవేయడమే లక్ష్యం

- వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




**హైదరాబాద్,జూలై28 :**
రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు.

మిగతాద్ది 2 లో



## ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి

- శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట,జూలై28:**
చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మిగతాద్ది 2 లో

### ప్రజా సమస్యల పరిష్కారమే

## ప్రభుత్వ లక్ష్యం

- ప్రజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



2లో..

**హైదరాబాద్,జూలై28 :**
ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఐ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

- హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే
- హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్



**హైదరాబాద్,జూలై28 :**
పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు. ఆవిధంగా పనిచేయాలని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు.

02

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

- ప్రజలు స్వాగతిస్తుంటే..వీరు విమర్శిస్తున్నారు
- నీట్‌పై కేంద్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించింది
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,జూలై28 :**
హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు.

2లో..

### తెలంగాణను దోచుకున్న

## ఇద్దరూ ఢిల్లీలో మకాం

- రేవంత్, కెటిఆర్‌లపై నిజామాబాద్ ఎంపి అర్వింద్ సెటైర్లు



**న్యూఢిల్లీ,జూలై28 :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఈరోజు ఢిల్లీలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంలో విజయవంతమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో విఫలమవడం వల్ల, తెలంగాణలో ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

మిగతాద్ది 2 లో

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

మొదటిపేజీ తరువాయి

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మిక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

# విద్యార్థులపై దమనకాండకు సమాధానం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దమనకాండకు సమాధానం చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారని ఆమె సూటిగా ప్రశ్నించారు. వారిపై టియర్ గ్యాస్ ఎందుకు ప్రయోగించారు.. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ కేంద్రానికి ప్రియాంక గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. అలాగే ప్రభుత్వ తీరును గట్టిగా తూర్పారా బట్టారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉందని అన్నారు. దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని విమర్శించారు. విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఎవరు తీరుస్తారని కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు. ఆ తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఉన్నారని పేర్కొన్నారు. ఆందోళన చేసిన విద్యార్థులు తీవ్రవాదులు కాదు కదా? అంటూ కేంద్రంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని నిలదీశారు. ప్రశ్నపత్రాల లీక్‌తో పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ ఘటనలకు కారణమైన మాఫియాను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పేపర్ల లీకేల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ల లీకేలతో వేల మంది విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిందని ప్రియాంక గాంధీ ఆందోళన చెందారు. 152 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని.. అయినా ఒక్కరిపైనా కూడా చర్యల్లేవని కాంగ్రెస్ ఎంపీ పెదవి విరిచారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో విద్యాశాఖ కేటాయింపులను తగ్గిస్తున్నారని విమర్శించారు. పదవికి రాజీనామా చేసిన మంత్రికి ఘనస్వాగతం పలకడం.. సిగ్గుపడేలా ఉందని అన్నారు. దేశంలో యువత ఏం కోరుకుంటోందో అర్థం కావట్లేదని ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురకలంటిం చారు. మహిళలను అవమానించిన ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ కేటాయించారని ఆరోపించారు. దేశంలో పరీక్షా విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు. మార్చుకో వాల్సింది కెమెరా యాంగిల్స్ కాదంటూ మోదీకి సూచించారు. తన మనసులోని యాంగిల్స్‌ను మార్చుకోవాలని మోదీకి స్పష్టం చేశారు. తన సలహాదారులను మార్చుకోవాలని ప్రధాని మోదీకి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హితవు పలికారు.

# తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాతపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కృషి భవన్ లో ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి మంగళవారంసమావేశమయ్యారు. ఈ సందర్భంగాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు. గత ప్రభుత్వం వినియోగించుకోకపోవడంతో రాష్ట్రంలో గతపదేళ్లుపేదలు సొంత ఇళ్లు నిర్మించుకోకపోవడంతో, ఇప్పుడు తీవ్ర డిమాండ్ నెలకొందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినసర్వేలో11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు సీఎం తెలిపారు. సాధ్యమైనంతత్వరగాతెలంగాణకు ఇళ్లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. ల్‌నినోనేపథ్యంలోవికసిత్భారత్గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)లో (వీబీ జీ రామ్ జీ) అదనపు పనులు చేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పనులు లేనందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలకు జీవనోపాధులు మెరుగు పర్చేందుకు, పంటల వైవిధ్యీకరణ ప్రోత్సాహానికి అదనపుపనులనుచట్టంలోచేర్చాలని సీఎం కోరారు.రైతులు తమ భూముల్లో కూరగాయలపందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం షెడ్లు, ఇళ్ల సమీపంలో ఆకు కూరలు, కూరగాయలతోటలు, వెదురు వనాలు పెంచుకునే పనులనువీబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండ ప్రాంతాలతో పాటు కొండ వాలుల్లో నీటి నిల్వ చేసుకునే కందకాలు, ఇప్పటికే ఉన్న ప్లాంటేషన్లు, పండ్ల తోటల్లో తేమ రక్షణకుకందకాల నిర్మాణం, వరదలు, ఇసుక మేటలతోదెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులు వీబీ జీ రామ్ జీలోచేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణ సమయంలో90 రోజుల వరకు పనులు చేసే అవకాశం ఉండేదని సీఎం తెలిపారు. వీబీ జీ రామ్ జీ లోనూ అందుకు అనుమతి ఇప్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి కోరారు. స్థానిక అవసరాలకుతగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఇతర పనులను విబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ÷ఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేంనరేందర్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ ఉన్నారు.

# భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

మొదటిపేజీ తరువాయి

భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఎ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు . ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ... ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

# నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

# హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సమీక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక్ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఢిల్లీలో మకాం

మొదటిపేజీ తరువాయి

పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా వందలాది కళాశాలలు కూడా మూసివేతకి సిద్ధంగా ఉన్నాయని ఎంపీ అన్నారు. కాంగ్రెస్‌కు ముందు, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి రుణభార ప్రాజెక్టులలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కుమ్మరించిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కే-కుటుంబం అపారమైన సంపదను కూడబెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు జెన్ జెడ్‌కు మద్దతుగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ మొసలి కన్నీళ్లు కార్చుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అత్యధిక నిరుద్యోగ రేటు ఉన్న రెండు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఎంపీ అన్నారు. దాదాపు 13 ఏళ్లుగా ఉద్యోగాల క్యాలెండర్‌ను నిలిపివేసినందుకు రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలంటూ సెటైర్ విసిరారు. తెలంగాణకు ఇప్పుడు ఆర్థిక క్రమశిక్షణ, స్వచ్ఛమైన పాలన ఉన్న ప్రభుత్వం కావాలన్నారు. అందుకే తెలంగాణ.. బీజేపీకి సిద్ధంగా ఉందని గట్టిగా నమ్ముతున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

మొదటిపేజీ తరువాయి

హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ పక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్-జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్-జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎ÷-లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార పక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి

శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు. రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు. శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు. శాసనసభ చట్టాల ద్వారానే కాకుండా ఆ చట్టాలను రూపొందించే సభ్యుల ప్రవర్తన, నిబద్ధత మరియు వ్యవహార శైలి ద్వారా కూడా అంచనా వేయబడుతుందని స్పీకర్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించడం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకాన్ని బలోపేతం చేయడం అనే ఉద్యేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా పార్లమెంటరీ వ్యవస్థలో నైతిక విలువల కమిటీ అనే వ్యవస్థ అభివృద్ధి చెందింది. రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. గత ప్రభుత్వంలో రూల్స్ బుక్ ను మార్చివేశారు. శాసనసభను సమర్థవంతంగా నడపడానికి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలిసి నూతన నిబంధనలతో రూల్స్ బుక్ ను రూపొందించాలి. శాసనసభ కమిటీలు ఇతర రాష్ట్రాలలో కూడా స్టడీ టూర్ చేసి ఆయా రాష్ట్రాల శాసనసభలలో అమలవుతున్న నిబంధనలను పరిశీలించాలి, వారి సలహాలు తీసుకోవాలని నా సూచన అని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండే విదంగా ఎథిక్స్ కమిటీ సూచనలు ఉండాలన్నారు. కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ... శాసనసభ మాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ సభ గౌరవాన్ని పెంచుతామని తెలిపారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం జూలై 29, 2026

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

▪ ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**కరపత్రం ప్రతినిది న్యూఢిల్లీ, జూలై 28**
కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్కలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు. జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే విషయం పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్, కె.రమాదేవి, పద్మనాభరావు, నాయకులు గోపాల్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డ్ అందుకున్న తైక్వాండో క్రీడాకారులు



**కరపత్రం ప్రతినిది హైదరాబాద్,జూలై 28**
గచ్చిబౌలీ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో 1,212 మంది కరాటే క్రీడాకారులతో నిర్వహించిన 'అతిపెద్ద కరాటే ప్రదర్శన' లో కాచిగూడలోని ఎంఎస్ఎస్ లా కళాశాలకు చెందిన లా విద్యార్థులు ఆర్.రాజు రాథోడ్, డాక్టర్ సూర్యప్రకాష్, పి.రఘు, పి.సాయి మహేష్, జి.ప్రమోద్, ఆర్.వెంకటేష్ నాయక్ సభావత్ వర్షా, లావణ్య, ఎస్. వైష్ణవి, ఎస్.వైభవి, ఎస్.సహస్రా, సిహెచ్.సాయి, స్మితిక, వర్షిణిలు పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ అందుకున్నారు. తైక్వాండో కరాటే విద్యార్థులకు జెఆర్ మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాకులు మాస్టర్ ఎం.జయంత్ రెడ్డి గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్, గోల్డ్ మెడల్స్ ను అందజేశారు. ఆర్.రాజు రాథోడ్ మాస్టర్ ఆధ్వర్యంలో గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించిన తైక్వాండో, కరాటే విద్యార్థులను ఎంఎస్ఎస్ లా కాలేజ్ ఫ్యాకల్టీ అభినందించారు. తైక్వాండో అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ రాజు రాథోడ్ ఆధ్వర్యంలో 35 మంది క్రీడాకరులు ఈ గిన్నీస్ వరల్డ్ రికార్డ్ లో పాల్గొని రికార్డు సాధించారు.

## ఆగస్టు 6నుంచి వైఎంసీఏ కార్గిల్ విక్టరీ స్పోర్ట్స్ ఫెస్టివల్

**కరపత్రం ప్రతినిది హైదరాబాద్, జూలై 28**



వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ నారాయణగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆగస్టు 6, 7, 8 తేదీల్లో 26వ వార్షిక వైఎంసీఏ కార్గిల్ విక్టరీ స్పోర్ట్స్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధానకార్యదర్శి ఎం. క్రిస్ట్ లీ గైస్ తెలిపారు. ఈ సందర్భంగా బాలబాలికలకు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో బాస్కెట్బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డి, మార్చ్ ఫాస్ట్, తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆగస్టు 4వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు నారాయణగూడలోని వైఎంసీఏలో లేదా సెల్: 7799665544, 7032660614లో సంప్రదించాలని ఆయన కోరారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా బలోపేతానికి కృషి చేయాలి ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**కరపత్రం ప్రతినిది వరంగల్,జూలై 28**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావును ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాదాసు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ మోర్చా సంస్థాగత బలోపేతానికి అవసరమైన చర్యలపై చర్చించారు.పార్టీ అభివృద్ధికి తమకు ఎల్లవేళలా మార్గ దర్శకత్వం, ఆశీర్వాదం అందించాలని నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావును కోరారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని,ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు సూచించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్ను రవి,దామెర సదానందం,దండు చక్రపాణి,తగరపు బాబు తదితర ఎస్సీ మోర్చా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## పోచమ్మ ఆలయంలో దొంగల బీభత్సం బంగారు, వెండి ఆభరణాల చోరీ

జిల్లాలోని గండిపేట్ మండలం ఖానాపూర్ పోచమ్మ ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ప్రసిద్ధ పోచమ్మ తల్లి దేవాలయంలో అర్ధరాత్రి చొరబడిన దుండగులు.. గుడిని గుల్ల చేశారు. అమ్మవారి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు హుండీని దోచుకెళ్లారు. దోపిడీ విలువ సుమారు రూ.20 లక్షల పైనే ఉంటుందని అంచనా. ఆధారాలు దొరక్కుండా ఆలయంలోని సీసీ కెమెరాల డీవీఆర్ కూడా దుండగులు మాయం చేశారు. పక్కా పథకం ప్రకారం, ఆలయ రూట్ మ్యాప్‌పై అవగాహన ఉన్నవారే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఆలయ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. దొంగల కోసం గాలింపు చేపట్టారు. అమ్మవారి సొత్తును దోచుకెళ్లిన పాపాత్ములను వెంటనే పట్టుకోవాలని భక్తులు, గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు.

## గురు పూర్ణిమ శుభాకాంక్షలు.. తెలిపిన డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

▪ గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత
▪ గురువుల ఆశీస్సులతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు
▪ ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 28**
జూలై-29న జరుపుకునే గురు పూర్ణిమ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు గురు పూర్ణిమ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. మన జీవితానికి దిశానిర్దేశం చేసి, జ్ఞాన వెలుగులు ప్రసరింపజేసే గురువుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. అక్షరజ్ఞానాన్ని అందించడమే కాకుండా, మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, విలువలు, సంస్కారం, సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందే మార్గాన్ని




చూపేది గురువులేనని పేర్కొన్నారు. తనకు విద్యాబోధ చేసిన ప్రతి గురువును ఈ సందర్భంగా హృదయ పూర్వకంగా స్మరించుకుంటున్నానని, తన జీవిత ప్రయాణంలో అడుగడుగునా మార్గనిర్దేశం చేసి, నేడు ఈ స్థాయిలో నిలబెట్టిన గురువులందరికీ కోటి వందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతి విద్యార్థి తమకు విద్యను బోధించిన గురువులను జీవితాంతం గౌరవించాలని, వారి ఆశీర్వాదాన్ని సంపాదించుకోవాలని సూచించారు. గురువుల పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండటం భారతీయ సంస్కృతి గొప్పతనమని, గురువులను గౌరవించే సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపు నిచ్చారు. గురు పూర్ణిమ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ పవిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించి వారికి కృతజ్ఞతలు తెలియజేయాలని డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యతో పాటు వినయం, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవరుచుకుని గురువుల ఆశయాలను సాకారం చేయాలని కోరారు.

## వరంగల్ రహదారుల అభివృద్ధికి ఆమోదం తెలపాలి.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతి

▪ న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి
▪ పెండింగ్ రోడ్లు, సర్వీస్ రోడ్లు, సీఆర్ఐఎఫ్ పనులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి

**కరపత్రం ప్రతినిది న్యూఢిల్లీ, జూలై 28**
వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కీలక రహదారి అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని కోరుతూ.. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన రహదారుల విస్తరణ, బలోపేతంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుంచి పెద్దపెండ్యాల, నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల కేంద్రం, దేవునూర్, సోమదేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల కేంద్రం వరకు ఉన్న రహదారిని విస్తరించి బలోపేతం చేయాల్సిన



అవసరాన్ని వివరించారు. హైదరాబాద్--కరీంనగర్--సిద్ధిపేట వైపు వెళ్లే వాహనాలకు వరంగల్ నగరంలోకి ప్రవేశించాల్సిన అవసరం లేకుండా జాతీయ రహదారులు 163, 563లను అనుసంధానించే కీలక మార్గంగా ఈ రహదారి ఉపయోగపడుతోందని తెలిపారు. వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు నిత్యం ఈ మార్గాన్ని వినియోగిస్తున్నందున పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారిని అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.
యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్--163) నాలుగు లైన్ల విస్తరణలో భాగంగా నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిన లింకులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. సర్వీస్ రోడ్ల మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగించాల్సి వస్తోందని, దీంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించినందున మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.
అదే విధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్)--2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట-నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి- హంటర్ రోడ్ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయం, వాణిజ్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు. వరంగల్ పార్లమెంట్ ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, వినతులను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఆంధ్ర ప్రాంత వాసులకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి

▪ రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్న వారి భూములను పేదలకు పంచాలి
▪ ప్రభుత్వ స్వాధీనమే ఏకైక పరిష్కారం: చింత ప్రకాష్

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 28**
మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింత ప్రకాష్ డిమాండ్ సమైక్య రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు ప్రత్యేకంగా తీసుకొచ్చి, ఆంధ్ర ప్రాంతం వాళ్లకు కేటాయించిన నల్లరేగడి భూములను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింత ప్రకాష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రకాష్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న కాలంలో, తెలంగాణ రైతులకు సరిగ్గా వ్యవసాయం రాదనే నెపంతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన (గుంటూరు తదితర) ప్రజలను తీసుకొచ్చి ఇక్కడ వేల ఎకరాల సారవంతమైన నల్లరేగడి భూములను ఉచితంగా కట్టబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వేర్వేరుగా విడిపోయినందున, అప్పట్లో ఉచితంగా పొందిన భూములపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల సర్వే (ఎస్ఆర్ఐ) ప్రక్రియలో కొందరు వ్యక్తులకు ఇటు




తెలంగాణలోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ రెండు చోట్లా ఓట్లు ఉన్నాయనే అంశం తెరపైకి వస్తోందన్నారు. రెండు చోట్లా ఓట్లు కలిగి ఉండి, ఇక్కడి నుంచి వెళ్లిపోయే వారి భూములను తెలంగాణ ప్రభుత్వం తన స్వాధీనంలోకి తీసుకుని, వాటిని స్థానిక పేద ప్రజలకు పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అప్పట్లో ప్రభుత్వ పరంగా దారాదత్తం చేసిన కోట్ల విలువైన భూములపై ప్రస్తుత ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో స్పష్టం చేయాలని, ఈ విషయంలో తక్షణమే విచారణ జరిపి, త్వరితగతిన చర్యలు చేపట్టాలని చింత ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గురు పూర్ణిమ శుభాకాంక్షలు.. తెలిపిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు ఎండి జుబేదా హుస్సేన్

▪ గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత
▪ గురువుల ఆశీస్సులతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 28**
జూలై-29న జరుపుకునే గురు పూర్ణిమ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు ఎండి జుబేదా హుస్సేన్ రాష్ట్ర ప్రజలకు, ఓరుగల్లు ప్రజలకు, విద్యార్థులకు గురు పూర్ణిమ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండి జుబేదా హుస్సేన్ మాట్లాడుతూ.. మన జీవితానికి దిశానిర్దేశం చేసి, జ్ఞాన వెలుగులు ప్రసరింపజేసే గురువుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. అక్షరజ్ఞానాన్ని అందించడమే కాకుండా, మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, విలువలు, సంస్కారం, సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందే మార్గాన్ని చూపేది గురువులేనని పేర్కొన్నారు. తనకు విద్యాబోధ చేసిన ప్రతి గురువును ఈ సందర్భంగా హృదయ పూర్వకంగా స్మరించుకుంటున్నానని, తన జీవిత ప్రయాణంలో అడుగడుగునా మార్గనిర్దేశం చేసి, నేడు ఈ స్థాయిలో నిలబెట్టిన గురువులందరికీ కోటి వందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతి విద్యార్థి తమకు విద్యను బోధించిన గురువులను జీవితాంతం గౌరవించాలని, వారి ఆశీర్వాదాన్ని సంపాదించుకోవాలని




సూచించారు. గురువుల పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండటం భారతీయ సంస్కృతి గొప్పతనమని, గురువులను గౌరవించే సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపు నిచ్చారు. గురు పూర్ణిమ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ పవిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించి వారికి కృతజ్ఞతలు తెలియజేయాలని ఎండి జుబేదా హుస్సేన్ ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యతో పాటు వినయం, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవరుచుకుని గురువుల ఆశయాలను సాకారం చేయాలని కోరారు.

## అంగన్వాడీల విషయంలో తప్పుడు ప్రచారం వైసీపీపై మంత్రి నారా లోకేశ్ విమర్శలు

అంగన్వాడీల విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలోనే అంగన్వాడీలకు అమ్మఒడి పథకం అందలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లికి వందనం అమలు చేసిందని తెలిపారు. పెనమలూరు నియోజకవర్గంలో తనకు మద్దతుగా అంగన్వాడీలు నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీని వైసీపీ నేతలు కావాలనే నిరసన కార్యక్రమంగా చూపుతున్నారని మండిపడ్డారు. ఈ అంశంపై మంత్రి లోకేశ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 'ఫేక్ వర్సెస్ రియల్' పేరుతో వీడియోను విడుదల చేశారు. అంగన్వాడీల పేరుతో విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో అంగన్వాడీ కార్యకర్తలకు అమ్మఒడి ఇవ్వకుండా గొడ్డలి పార్టీ అన్యాయం చేసిందని మంత్రి మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు తల్లికి వందనం పథకం వర్తింపజేయడంతో సంతోషంతో వారు నా పెనమలూరు నియోజకవర్గ పర్యటనలో కృతజ్ఞతలు తెలిపారు. గొడ్డలిపోటును గుండెపోటుగా ప్రచారం చేసిన గొడ్డలి పార్టీ.. అంగన్వాడీల ఈ కృతజ్ఞత ర్యాలీని, నిరసన ర్యాలీ అంటూ విష ప్రచారం చేస్తోంది' అని ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# నిమ్మకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్**
కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా పద్నాలుగవ రోజైనా మంగళవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని నిమ్మకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. బుధవారం శాకంబరీ ఉత్సవాల చివరి రోజు కావడంతో అమ్మవారిని 54 రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించడానికిగాను అన్నమయ్య సేవా ట్రస్టు సభ్యులు వాటిని మాలలుగా కట్టారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా ప్రారంభమైన 'వన మహోత్సవం.



నగరాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యం -- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన వన మహోత్సవం' కార్యక్రమాన్ని 53వ డివిజన్ సాయి నగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. నగరాన్ని కేవలం క్లీన్ సిటీ'గానే కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగర మేయర్ తెలిపారు.వన మహోత్సవం ప్రారంభోత్సవంలో భాగంగా సాయి నగర్‌లో ఒకే రోజు సుమారు 500 మొక్కలను నాటారు. నగరవ్యాప్తంగా ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని గృహాలకు 3 లక్షల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, వివిధ డివిజన్లలో సుమారు లక్ష మొక్కలను నాటే లక్ష్యాన్ని నగరపాలక సంస్థ నిర్దేశించుకుంది.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న అనుకూల సమయంలో మొక్కలు నాటితే అవి సులభంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, కరీంనగర్‌ను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమన్, వంగల పవన్ కుమార్, కాలనీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మహిళలు , స్థానికులు , డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ 2, 3, 4, 5, 8 వార్డుల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ఆవుల రాజిరెడ్డి

- ◆అర్హులైన ప్రతి ఓటర్ పేరు జాబితాలో నమోదయ్యేలా ఎలాంటి పొరపాట్లకు తాగు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ◆ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా ఎంతో కీలకం
- ◆ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా ఎస్ఐఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలి









**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూలై 28**
మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మంగళవారం నాడునర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 5, 8 వార్డుల్లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నర్సాపూర్ నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతి గురించి అడిగి తెలుసుకుని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలనికోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొన్న ఆవుల రాజిరెడ్డి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు

# ఫ్లైఓవర్‌పై మర్రిచెట్టు ముప్పు... నిద్రపోతున్న అధికారులు!

- ◆జమ్మికుంటలో ప్రమాద ఘంటికలు మోగుతున్నా స్పందన శూన్యం
- ◆ఆర్అండ్బీదా బాధ్యత? మున్సిపాలిటీదా? ప్రజల ప్రాణాలతో చెలగాటమా?





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 28:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న ఓ సమస్యపై సంబంధిత శాఖలు ఇప్పటికీ కళ్లు తెరవకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ప్రమాద సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాత అంబేద్కర్ కరెంట్ ఆఫీస్ ఆవరణ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్క భాగంలో మొలిచిన మర్రిచెట్టు రోజురోజుకూ భారీగా పెరుగుతోంది. చెట్టు ఊడలు బ్రిడ్జి కిందికి వేలాడుతూ కనిపిస్తుండగా, వేర్లు కాంక్రీట్ నిర్మాణంలోకి చొచ్చుకుపోతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణాలపై పెరిగే ఇలాంటి చెట్లు కాలక్రమేణా కాంక్రీట్‌ను బలహీనపరచి నిర్మాణ స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ ఫ్లైఓవర్‌ను ఉపయోగిస్తున్నారు. భారీ వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర రవాణా వాహనాలు నిరంతరం ఈ బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో బ్రిడ్జిపై పెరిగిన మర్రిచెట్టును వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అయితే ఈ సమస్యపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫ్లైఓవర్ నిర్వహణ బాధ్యత లిరోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్అండ్బీ)లిదా? లేక పట్టణ పరిధిలో ఉన్నందున మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాధ్యత ఎవరిదైనా ప్రజల భద్రతే ముఖ్యమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.చిన్న మొక్కగా ఉన్నప్పుడే తొలగించాల్సిన చెట్టు ప్రస్తుతం భారీగా పెరిగి ఊడలు కిందికి వేలాడే స్థాయికి చేరుకోవడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు తరచూ ఫ్లైఓవర్ మీదుగా ప్రయాణిస్తున్నప్పటికీ ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని విమర్శిస్తున్నారు. గతంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చెట్ల వేర్లు, నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ నిర్మాణాలు దెబ్బతిన్న సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తున్న స్థానికులు, జమ్మికుంటలో అలాంటి పరిస్థితి రాకముందే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గం, ఆర్అండ్బీ అధికారులు సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి చెట్టును సురక్షితంగా తొలగించి బ్రిడ్జికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు."ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు... ప్రమాదాన్ని ముందే నివారించడం అధికారుల బాధ్యత" అని స్థానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖలు పరస్పర బాధ్యతలపై చర్చించకుండా వెంటనే స్పందించి ఫ్లైఓవర్‌పై పెరిగిన మర్రిచెట్టును తొలగించి, బ్రిడ్జి భద్రతపై సాంకేతిక పరీక్షలు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి వెంటనే.. తులం బంగారం కూడా ఇవ్వాలి -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**కరపత్రం ప్రతినిధి వీణవంక జూలై 28**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మరింత వేగం చూపాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వేలాది పేద కుటుంబాలకు ఆడబిడ్డల వివాహాల్లో ఆర్థిక భరోసాగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పథకాల వల్ల నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన సహాయం అందిందని, తెలంగాణలో సంక్షేమ పాలనకు ఇవి నిదర్శనాలని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సకాలంలో అందించడంతో పాటు ఎన్నికల హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వీణవంక, జమ్మికుంట మండలాల రైతుల ప్రయోజనాల కోసం పెండింగ్‌లో ఉన్న కాల్వల నిర్మాణ పనులను పూర్తి చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని పంపుల ద్వారా ఎత్తిపోసి హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించిన ఎమ్మెల్యే, రైతులు, మహిళలు, పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోపీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి లో మేలుకొలుపు పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం

- ◆ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య
- ◆సైబర్ నేరాలనుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలి మాదకద్రవ్యాల దుష్పరిణామాలు బాల్యవిహాల వల్ల కలిగే నష్టాలు
- ◆రోడ్డు భద్రత నియమల ప్రాముఖ్యత ప్రేమ వివాహాలలో విద్యార్థులు పాటించవలసిన జాగ్రత్తలు
- ◆సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వివిధ సామాజిక రుగ్మతల గురించి కళ రూపాలు సందేశ్మాత్మక ప్రదర్శన లా ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు
- ◆విద్యార్థులకు పలు అసంఘటిత సందేశాల కోసం పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషకరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య









**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూలై 28**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనిపీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో మంగళవారం నాడు మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మేలుకొలుపు పోలీస్ కళాబృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మెదక్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ హెచ్. సురేందర్, జనార్ధన్, ఇసక్ లతో కూడిన బృందం పాఠశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించింద అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలి, మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్పరిణామాలు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, ప్రేమ వ్యవహారాల్లో విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలు, అలాగే సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వివిధ సామాజిక రుగ్మతల గురించి కళారూపాలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు చక్కగా వివరించార ని పాఠశాలప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలియజేశారు విద్యార్థిని విద్యార్థుల కుఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మంచి విలువలను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని మేలుకొలుపు పోలీస్ కళాబృందం అందించిన సందేశాలు విద్యార్థులను విశేషంగాఆకట్టుకున్నాయనిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖ చేపడుతున్న ప్రజా చైతన్య కార్యక్రమాన్ని తిలకించి అభినందించారు.

# వెల్దుర్తి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ లు చేసిన అడిషనల్ ఎస్పీ వికాత్ కుమార్ సింగ్

- తనిఖీలలో భాగంగా వెల్దుర్తి ఎస్సై బి కరుణాకర్ రెడ్డి కి స్టేషన్ సిబ్బందికి తగు సలహాలు సూచనలు సూచించారు
- స్టేషన్లోని వివిధ రిజిస్టర్లు కేసు డైరీలో పెయింటింగ్ కేసుల పూర్వకతని పరిశీలన
- ప్రజల నుంచి స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను పై త్వరి తగతిన స్పందించి పాదరసంగా అంశాలను చేపట్టాలని ఆదేశం



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూలై 28**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను మంగళవారం నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ సింగ్ అకస్మాత్తుగా తనిఖీలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనిఖీలో భాగంగా ఎస్ హెచ్ ఓ వెల్దుర్తి బి.కరుణాకర్ రెడ్డి కి స్టేషన్ సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని రికార్డులపరిశీలన:స్టేషన్‌లోని వివిధ రిజిస్టర్లు, కేస్ డైరీలు పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించడం.భద్రతా చర్యలు పరిశుభ్రత పోలీస్ స్టేషన్ ఆవరణ, లాకప్ గదులు ఆయుధాల భద్రతను తనిఖీ చేయడం.సిబ్బంది పనితీరు: స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి పనితీరుపై దిశానిర్దేశం చేయడం, శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు ఇవ్వడం.ప్రజా ఫిర్యాదులుప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పారదర్శకంగా విచారణ జరపాలని ఆదేశించడం. జరిగిందని వారు తెలియజేశారు